RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 01 సంచిక 445 శనివారం 24 మే 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana

## గ్రూప్ 2,3 ఇంటర్వ్యూలకు కసరత్తు




కోర్టు కేసులతో నియామకాల్లో జాప్యం  కొలిక్కొచ్చిన కోర్టు వివాదం

ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియను పూర్తి చేసిన టీజీపీఎస్సీ

రోస్టర్ పాయింట్లు, పోస్టుల సంఖ్య ఆధారంగా

1:11 నిష్పత్తిలో జాబితా ప్రకటించే అవకాశం


ప్రాధాన్యత క్రమంలో పోస్టుల్ని భర్తీ చేసే యోచన

> గ్రూప్-1 సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిలిపివేయాలంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించడం, పిటిషనర్లకు న్యాయస్థానం జరిమానా విధించడంతో గ్రూప్1 సర్టిఫికెట్ వెరిఫికేషన్ తుది తీర్పుకు లోబడి నిర్వహించారు.గ్రూప్1 వ్యవహారంపై కమిషన్ వాదనలతో కోర్టులో న్యాయ వివాదం కొలిక్కి వచ్చిన వెంటనే టీజీపీఎస్సీ మిగిలిన ఉద్యోగ నియామక పరీక్షలకు సంబంధించిన కసరత్తు పూర్తి చేయాలని కమిషన్ భావిస్తోంది.తెలంగాణలో 2,171 గ్రూప్-2, 3 పోస్టుల భర్తీకి కమిషన్ కసరత్తు ప్రారంభించింది,. రాత పరీక్షల్లో జనరల్ ర్యాంకింగ్ ఆధారంగా అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన చేపట్టేందుకు పరిపాలన ప్రక్రియను టీజీపీఎస్సీ ఇప్పటికే పూర్తి చేసింది.

హైదరాబాద్, మే 23, తెలంగాణలో ఏప్రిల్ నాటికి ఉద్యోగ నియామకాల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం భావించినా కోర్టు కేసులతో జాప్యం జరుగుతోంది.ప్రాధాన్యత క్రమంలో గ్రూప్ 1, 2, గ్రూప్ 3 ఉద్యోగాలను భర్తీ చేయాలని భావించినా ఆలస్యమైంది.గ్రూప్ 1 వ్యవహారం కొలిక్కి రావడంతో గ్రూప్2, 3 సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపడతారు.తెలంగాణ గ్రూప్ 1 నియామక ప్రక్రియ కొలిక్కి వస్తుడంటంతో మిగిలిన ఉద్యోగ నియామకాలను కొలిక్కి తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. గ్రూప్-1 సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిలిపివేయాలంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించడం, పిటిషనర్లకు న్యాయస్థానం జరిమానా విధించడంతో గ్రూప్1 సర్టిఫికెట్ వెరిఫికేషన్ తుది తీర్పుకు లోబడి నిర్వహించారు.గ్రూప్1 వ్యవహారంపై కమిషన్ వాదనలతో కోర్టులో న్యాయ వివాదం కొలిక్కి వచ్చిన వెంటనే టీజీపీఎస్సీ మిగిలిన ఉద్యోగ నియామక

మిగతా 2లో

## రూ. 200 కోట్ల విలువైన స్థలం కబ్జా



నెలకు రూ.10లక్షలకు అద్దెకిచ్చిన ఘనుడు


రంగంలోకి దిగిన హైడ్రా

ఇంటిని అద్దెకు తీసుకొని యజమానికి తెలియకుండానే అక్రమ నిర్మాణం

హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్‌లో సుమారు రూ.200 కోట్లు విలువ చేసే రెండు ఎకరాల పార్క్ స్థలాన్ని ఆక్రమణదారుల చెర నుంచి హైడ్రా విడిపించింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 41 పెద్దమ్మగుడి దగ్గరలో నాలాతో పాటు పార్క్ రహదారిని ఆక్రమించి నిర్మించిన భవనాలను హైడ్రా సిబ్బంది నేలమట్టం చేశారు

2

## కోవిడ్ కలకలం



కూకట్‌పల్లిలోని ఓ డాక్టర్‌కు పాజిటివ్ నిర్ధరణ

ఏపీలోనూ కరోనా కేసు నమోదు

2

## రాష్ట్రాభివృద్ధికి కేంద్రంతో కలిసి పని చేస్తాం

హుగ్గెల్లి కూడలిలో బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ

భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు

అదాని, అంబానీలతో పోటీ పడేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం

ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తాం

సీఎం రేవంత్ రెడ్డి



సంగారెడ్డి:
రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్ర సాయం తీసుకుంటామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తేనే అభివృద్ధిని సాధించగలమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో శుక్రవారం రేవంత్ రెడ్డి పర్యటించారు. మెదక్ అంటే ఇందిరమ్మ, ఇందిరమ్మ అంటే మెదక్ అని, ఇక్కడి ప్రజలను కాంగ్రెస్ ఎప్పుడూ గుర్తుపెట్టుకుంటుందని అన్నారు. జిల్లాలోని పస్తాపూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. జహీరాబాద్ నిమ్జ్ కోసం భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని సీఎం ప్రకటించారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ నిలవాలని కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతానికి అవసరం అయిన నిధులు మంజూరు చేస్తామని, నారాయణ్‌ఖేడ్ అభివృద్ధికి ప్రత్యేక సమీక్ష నిర్వహించి అవసరం అయిన నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. పటాన్‌చెరు ప్రాంతం మినీ ఇండియాలాంటిదని, ఈ ప్రాంతంలో ఇందిరమ్మ ప్రధానిగా ఉన్నప్పుడే అభివృద్ధి జరిగిందని రేవంత్ రెడ్డి అన్నారు. సింగూరు ప్రాజెక్టును ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసా అమలు చేశామని తెలిపారు. ఐదు సంవత్సరాలలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామని, అదానీ, అంబానీలతో

మిగతా 2లో

## పాక్ ఉగ్రవాదాన్ని పోషిస్తోంది

ఆ విషయం ఆపరేషన్ సిందూర్‌తో బహిర్గతం

మోదీ సంకల్పం, సైనికుల అద్భుత ప్రదర్శనతో విజయం

దేశ భద్రతలో బీఎస్ఎఫ్ పాత్ర ప్రశంసనీయం

కేంద్ర హోంమంత్రి అమిత్ షా



భారత్‌లో ఉగ్రవాదం పూర్తిగా పాకిస్థాన్ స్పాన్సర్ చేసినదే అనే వాస్తవాన్ని 'ఆపరేషన్ సిందూర్' బయటపెట్టిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో బీఎస్ఎఫ్ తన సామర్థ్యాన్ని నిరూపించుకుందని, పాక్ దుష్ట కార్యకలాపాలను అడ్డుకుందని తెలిపారు. ఢిల్లీలో బీఎస్ఎఫ్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు.

2

## 29 నుంచి దోస్త్ సీట్ల కేటాయింపు



ముగిసిన ఫస్ట్ రిజిస్ట్రేషన్ల గడువు

87 వేల మంది పైగా రిజిస్ట్రేషన్లు

స్కోర్ రిజర్వేషన్ ఆధారంగా సీట్ల కేటాయింపు

రెండో విడత 30 నుంచి జూన్ 8 వరకు

జూన్ 30 నుంచి తరగతులు ప్రారంభం

హైదరాబాద్, మే 23
తెలంగాణలో డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం దోస్త్ - 2025 షెడ్యూల్ విడుదలైన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఫస్ట్ ఫేజ్ రిజిస్ట్రేషన్ల గడువు ముగిసింది. మరోవైపు వెబ్ ఆప్షన్ల గడువు కూడా పూర్తి కానుంది.మరికొన్ని గంటలు మాత్రమే ఉండటంతో రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు.దోస్త్ ఫస్ట్ ఫేజ్ కు సంబంధించి 87వేలకుపైగా విద్యార్థులు రిజిస్ట్రేషన్లుచేసుకున్నారు. వీరిలో 50 వేలకుపైగా మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఎంచుకున్నారు. మిగిలిపోయిన విద్యార్థులు కూడా వెబ్ సైట్ లోకి వెళ్లి ప్రాసెస్ పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. మే 29వ తేదీన ఫస్ట్ ఫేజ్ సీట్లను కేటాయించనున్నారు.దోస్త్ 2025 ఫస్ట్ ఫేజ్ లో సీట్లు పొందే విద్యార్థులు మే 30వ తేదీ నుంచి ఆయా కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాలి. ఈ గడువు జూన్ 6వ తేదీతో ముగుస్తుంది. సీటు పొందిన కాలేజీలో రిపోర్టింగ్ చేయకపోతే? వారి సీటు రద్దు అవుతుంది. మొదటి సెమిస్టర్ తరగతులు జూన్ 30వ తేదీ నుంచి ప్రారంభవుతాయి.దోస్త్ ఫస్ట్ ఫేజ్ లో సీటు పొందే విద్యార్థులు

మిగతా 2లో

## ఎమ్మెల్సీ కవిత లేఖ ఉత్తదే...

వరంగల్ సభతో బీఆరఎస్ ఖేల్ ఖతం

కేసీఆర్‌కు కవిత సలహా ఇచ్చే స్థాయి ఉందా...

బీఆర్ఎస్ ఆడుతున్న నాటకం

మంత్రి కోమటిరెడ్డి



2

## సీఎం అవినీతి బట్టబయలు

రేవంత్‌రెడ్డి అడ్డంగా ఇరుక్కుపోయారు

ఎన్డీఏ ప్రభుత్వం ఈసారైనా చర్యలు తీసుకుంటుందా

కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంలా తెలంగాణ

దర్యాప్తు సంస్థలు కూడా ధ్రువీకరిస్తున్నాయంటూ కేటీఆర్ ట్వీట్



నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరు ఈడీ బయట పెట్టడంతో సీఎం అవినీతి బండారం మొత్తం బయటపడిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన, యంగ్ ఇండియా సంస్థకు విరాళాలు ఇస్తే పదవులు ఇప్పిస్తానని రేవంత్ రెడ్డి ప్రలోభ పెట్టారని ఈడీ నమోదు చేసిన ఛార్జిషీట్?తో సీఎం అవినీతి సామ్రాజ్యం బట్టబయలైందని పేర్కొన్నారు.

2

# ఘన సత్కారం



మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట్ భూంపల్లి:ఈ నేల 18 న హైదరాబాద్ లోని సారథి స్టూడియో లో జరిగిన మిస్ తెలంగాణ అందాల పోటీలో ప్రథమ విజేత గా గెలుపొందిన అక్బర్ పెట్ భూంపల్లి మండలం రుద్రారం గ్రామానికి చెందిన లితుమ్మల ఆర్తి నీ శాలువాతో సత్కరించిన సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి , సిద్దిపేట జిల్లా అనురాధ తో పాటు బహుమతి ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి సీనియర్ నాయకులు మద్దుల సోమేశ్వర్ రెడ్డి, వీరారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ పన్యాల వెంకట్ రెడ్డి.

# తడిసిన ప్రతి ధాన్యం గింజ ను కొనుగోలు చేయాలి



మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 23 మే :యువ రైతు అక్కేం నాగరాజు ఇల్లంతకుంట మండల కేంద్రం లోని కొన్ని గ్రామాల్లో దాదాపుగా ధాన్యం అరబోసి నెలలు గడుస్తున్నా సరైన సమయానికి లారీలు రాక రైతులు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. అధికారులు,ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వల్ల కొన్ని గ్రామాల్లో ఉన్న ధాన్యం పూర్తిగా తడిచి పోయింది అన్నారు.అట్టి ధాన్యన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి. అలాగే వర్షాకాలం ప్రారంభం లో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండే విదంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమం లో రైతులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

# తాసిల్దార్ శ్రీకాంత్





మనప్రజాప్రతినిధి//చేగుంట మే 23 :రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్ అన్నారు. మండలంలోమొత్తం 27ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 23 ధాన్యం కొనుగోలు సెంటర్లలో కొనుగోలును పూర్తిగా ముగించినట్లు తాసిల్దార్ శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం చేగుంట మండల కేంద్రంలో ఉన్న చందాయిపెట్, మక్కారాజ్ పెట్, వడియారం,ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేసి ముందుగా వరి ధాన్యం సెంటర్లలో కొనుగోలు ప్రక్రియ ను స్వయంగా పరిశీలించి తేమ శాతం వచ్చిన ధాన్యన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని పిపిసి లను ఆదేశించారు. ట్యాగ్ చేసిన వరి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలిస్తున్న తీరును వరి కొనుగోలు సెంటర్ల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు లో గణనీయమైన వృద్ధి దిశగా ముందుకు పోతున్నట్లు చెప్పారు.ఈరోజు వరకు మండలంలో 1.60 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, జిల్లాలో చేగుంట మండలమే అత్యధికంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసిందని అన్నారు అధిక వర్షాలను దృష్టిలో పెట్టుకుని గడిచిన వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని తరలించడానికి లారీలను అదనంగా సమకూర్చుకొని ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని పిపిసి ఇంచార్జ్ లకు ఆదేశించారు మండలంలో మొత్తం 27 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉండగా 23 ధాన్యం కొనుగోలు సెంటర్లలో కొనుగోలను పూర్తిగా ముగించినట్టు తెలిపారు, కేవలం బి,కొండాపూర్ గ్రామంలో వరి కోత కొంచెం ఆలస్యమైనందున అక్కడ కూడా రేపటి వరకు పూర్తి చేయాలని పిపిసి లకు ఆదేశించారు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటూ మండలం లో కొనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తామని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, రైతులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు ఈకార్యక్రమంలో ఆర్ఐ సంతోష్, పిపిసి ఇంచార్జ్ స్వామి యాదవ్, రైతులు యాదగిరి, చాకలిలాలు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# కర్ణాటకలో సైబర్ నేరస్థుడిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఖమ్మం మనీ లాండరింగ్ కేసులో అరెస్టు చేస్తామని ఖమ్మంకి చెందిన రిటైర్డ్ ఉద్యోగిని బెదిరించి, డిజిటల్ అరెస్టు చేసి సుమారు 1.12 కోట్ల రూపాయలు దోచుకున్న కేసులో వ్యక్తిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు కర్ణాటకలోని హుబ్లీలో అరెస్టు చేసినట్లు సి.పి. సునీల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం అర్బన్ మండలంలోని టీచర్స్ కాలనికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి అయిన నాగుల బ్రహ్మంకి ఫోన్ లో మనీ లాండరింగ్ పాల్పడారని, ముంబాయి పోలీసులమని, అరెస్టు చేస్తామని బెదిరించి, అక్టోబర్- 2024 లో ఫలు ధఫాలుగా సుమారు 1.12 కోట్ల రూపాయలు దోచుకున్న కేసులో రూ. 32 లక్షలు అకౌంటికి వెళ్ళిన మహ్మద్ జాఫర్ బెల్గాం, వయస్సు 40 సం? రాల వ్యక్తిని కర్ణాటకలోని హుబ్లీలో అరెస్టు చేసినట్లు, నిందుతున్ని సైబర్ క్రైమ్ కోర్టులో హాజరుపరిచి, రిమాండ్ కి తరలించారు అని తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించి, కర్ణాటకలోని హుబ్లీలో నిందుతున్ని అరెస్టు చేసి, ఖమ్మంకి ట్రాన్సిట్ వారెంట్ ద్వారా తీసుకువచ్చిన సైబర్ క్రైమ్ డి. ఎస్పి, సి హెచ్ ఆర్ వి ఫణిందర్ ని, ఎస్సై రంజిత్ కుమార్ ని, సహకరించిన ఎస్సై బిఐ విజయకుమార్ మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి.పి అభినందించారు.

# నిబంధనలు వ్యతిరేకిస్తున్న క్వారీ యజమానులు.?

**సమీప గ్రామాల ప్రజలు ఇక్కట్లు? చోద్యం చూస్తున్న అధికారులు? మామూళ్ల మత్తులో అధికారులు, ప్రజాప్రతినిధులు,,? బీటలు వారుతున్న గిరిజనుల నివాస గృహాలు? పట్టించుకునే వారే కరువయ్యారు!**



మన ప్రజాప్రతినిధి//అల్లూరి జిల్లా హుకుంపేట:ఈ ధ్వనులు ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో జరుగుతున్న బాంబుపేలుళ్లు కావు. అల్లూరి జిల్లా హుకుంపేట మండలం కోట్న పల్లిలో జరిగిన క్వారీ పేలుళ్లవి. ఎప్పుడో ఓసారి కూడా కాదు. క్వారీ కోసం బాంబు పేలుళు నిత్యకృత్యమవడంతో గ్రామస్థులుబెంబేలెత్తిపోతున్నారనిద్రలేని రాత్రులు గడుపుతున్నామని వాపోతున్నారు. కొట్నాపల్లిలో నిబంధనలను పాటించకుండా వారి నిర్వహిస్తూ సమీప గ్రామాల గిరిజన ప్రజలకు నిత్యం నరకం చూపిస్తున్న అధికారులు కానీ ప్రజాప్రతినిధులు సైతం పట్టించుకోకపోవడం గమనార్హం. ఆ దేవుడు చేసిన పాపమో, లేక గిరిజనుల శాపమో కానీ గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని అక్రమార్కులు తమ జేబులు నింపుకునేందుకు గిరిజన ప్రాంతాలను ఎన్నుకొని క్వారీలు నిర్వహిస్తూ నిబంధనలను అతిక్రమించి కోట్లాది రూపాయలు కాజేస్తున్నారు. వీరి వల్ల అమాయక గిరిజనుల ఇల్లు శిధిల వాస్తుకు చేరే పరిస్థితి నెలకొన్న ఇల్లు బీటలు వాడుతున్న పట్టించుకునే వాడే కరువయ్యాడు.అల్లూరి జిల్లా హుకుంపేట మండలంలో క్వారీలు. పరిసర గ్రామస్థులను హడలెత్తిస్తున్నాయి.30 ఏళ్లుగా క్వారీలు నడుస్తున్నా.గతంలో పెద్దమొత్తంలో తవ్వేందుకు కంప్రెషర్ జాకీ విధానంలో రాయిని పగులగొట్టేవారు. కానీ ఎన్ హెచ్ 516ఇ రోడ్డు నిర్మాణాని గురించి ఏర్పాటు చేసిన కోట్నపల్లి వద్ద తాత్కాలిక క్వారీ లో ఏజెన్సీ ప్రాంతంలో ఇప్పుడు ఎన్నడూ లేని విధంగా కొత్త విధానం తో బోర్ బ్లాస్టింగ్ విధానంలో పేలుళ్లు చేపట్టడం ప్రమాదకరంగా మారుతోంది. భారీ ఎత్తున పేలుళ్లు చేపడుతున్నారు. క్వారీ పరిసరాల్లోని రెండు కిలోమీటర్ల దగ్గరలో ఉన్న గ్రామలో మేర భూమి దద్దరిల్లిపోతోంది. రాళ్లు పడి ఇళ్లు దెబ్బతింటున్నాయి. రేకులు, గోడలు పగులుతున్నాయి. పంటలు సైతం నష్టపోతున్నామని రైతుల వాపోతున్నారు.రాళ్లు మీద పడటంతో గ్రామస్థులు గాయపడిన సందర్భాలున్నాయి. తరచూ ఇళ్లు మరమ్మతులు చేసుకోలేక గ్రామస్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇటు క్వారీలో పని చేసే కార్మికుల రక్షణకు సైతం యజమాన్యం చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు అంటున్నారు. రెవెన్యూ, పోలీసు శాఖల పర్యవేక్షణ కరవవడంతో పేలుళ్లు యథేచ్ఛగా జరుగుతున్నాయనే అభిప్రాయాలు ఇంత జరుగుతున్నా అధికారుల నిర్లక్ష్యం ఎందుకోననిపరిసర ప్రాంత ప్రజల్లో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు ప్రజాప్రతినిధులు మామూళ్ల మత్తులో పడి, నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని, అక్రమార్కులపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు లేకపోలేదు. ఇంత జరుగుతున్నా బాధితులు గోడు వెలిబుచ్చుతున్న కొంతమంది పాత్రికేయులు ఆమ్యామ్యాలకు లోనై అక్రమార్కులకు సహకరిస్తూ తామే వీరులము దీరులము సూరూలము అనే ధోరణిలో ఉంటూ ప్రజా సమస్యలను పత్రికల్లో ప్రచురించేందుకు సైతం వెనకాడుతున్నారనేఆరోపణలు లేకపోలేదు. ఈ క్వారీ పేలుళ్లతో తీవ్రంగా నష్టపోతున్నామని. ప్రాణాలు సైతం పోతున్నాయని అధికారులు ఇప్పటికైనా స్పందించి సమీప గ్రామాలకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# గ్రామ పాలన అధికారులు (జీపీవో) పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి



మనప్రజాప్రతినిధి /ఉమ్మడి వరంగల్ :-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జీపీవో పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25 న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరిగే పరీక్షకు 198 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు.వరంగల్ లోని ఇస్లామీయ జూనియర్ కళాశాలలో పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ల పై హెచ్‌వోడీ అటెస్టు చేయించాలన్నారు. అలాగే ఐడీ ప్రూఫ్ తీసుకొని పరీక్షకు హాజరు కావాలని, పరీక్ష కేంద్రంలో పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. డి ఆర్ ఓ పరీక్షను పర్య వేక్షిస్తారన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. డీఎంహెచ్‌వో ఆరోగ్య శిబిరం, నిరంతరాయ విద్యుత్, మున్సిపల్ శాఖలకు పారిశుద్ధ్యం పనుల కేటాయింపులు చేశారు. ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, డిఎం హెచ్ ఓ , సాంబశివరావు, ఎన్పిడిసిల్ ఎస్ఈ, బల్దియా హెల్త్ ఆఫీసర్ రాజేష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ అర్షియా తబస్సుమ్, ఏవో విశ్వ ప్రసాద్ , తహసీల్దార్ ఇక్బాల్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పసుపులేటి వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల



సత్తుపల్లి మన ప్రజా ప్రతినిధి న్యూస్ మే 23 : ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని స్థానిక లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో శుక్రవారం సాయంత్రం విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు ఏకైక కుమార్తె పసుపులేటి కావ్య ,మహేష్ ల వివాహ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విచ్చేసి నూతన దంపతులను ఆశీర్వదించారు. మంత్రి తుమ్మల వెంట కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు రామిశెట్టి సుబ్బారావు ,నరేందర్ రెడ్డి , నాయుడు వెంకటేశ్వరరావు, రాంమోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి



మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జిల్లా లోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచే విధంగా బడిబాట కార్యక్రమాన్ని సమన్వయం తో విజయవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రానున్న విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచే విధంగా చేపట్టనున్న బడిబాట కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమ నిర్వహణకు ప్రణాళిక అవసరమని, తహసిల్దార్, ఎంపీడీవోలు, ఎంఈఓ లు సమన్వయం తో కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవోలు సమావేశాన్ని నిర్వహించుకోవాలని, మండల ప్రత్యేకాధికారిని కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. గ్రామాలలో బడిబాట పై అవగాహన కార్యక్రమాలు అధికారులు సమన్వయంతో నిర్వహించాలన్నారు. బడిబాట కార్యక్రమాల నిర్వహణతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగే విధంగా కృషి చేయాలన్నారు. జూన్ 6వ తేదీ నుండి వివిధ కార్య క్రమాలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యా ప్రగతిలో వెనకబడిన విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో కంప్యూటర్ విద్యా బోధన ద్వారా మెరుగు పరిచే విధంగా నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు పంపిణీ చేయాలన్నారు. పాఠశాలల విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ఏకరూప దుస్తులు సిద్ధంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణులు అయిన విద్యార్థులు ప్రభుత్వ, కేజీబీవీ విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ చదివేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. పాఠశాలలకు అవసరమైన వసతుల కల్పన విషయమై ఎంపీడీవోల దృష్టికి తీసుకెళ్లి ఎంఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమాల నిర్వహణపై జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి వివిధ అంశాల గురించి సంబంధిత శాఖల అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో విద్యాలత, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎంఈవోలు, తర అధికారులు పాల్గొన్నారు.

## సిపిఐ మహా సభలను జయప్రదం చేయాలి



మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :నేదునూరి జ్యోతి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుదేశంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వీరోచిత విప్లవాల చరిత్ర కలిగిన శ్రమ జీవుల కార్మిక రైతు కూలీల పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని నేదునూరి జ్యోతి తెలిపారు. ఈనెల 26, 27 తేదీలలో హనుమకొండ జిల్లా సిపిఐ రెండవ మహాసభ హాసన్ పర్తి మండల కేంద్రంలో జరుగుతుందని, 26వ తేదీన హాసన్ పర్తిలో జరిగే ప్రజా ప్రదర్శన బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, తక్కల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొంటారని తెలిపారు. బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున హసన్పర్తి మండలం వంగపాడు గ్రామంలో దోమ రాకేష్ అధ్యక్షతన జరిగిన సమావేశమునకు ముఖ్యఅతిథిగా నేదునూరి జ్యోతి హాజరై మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం పేరు మీద ధనస్వామ్యం భూస్వామ్యం ఫాసిజం రాజ్య మేలుతుందని ధ్వజమెత్తారు. గుత్తా కోటీశ్వరులకు రైట్ ఆఫ్ లోన్స్ పేరుతో 16 లక్షల 35 వేల కోట్లు రద్దు చేయడాన్ని ఆక్షేపించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతు పెట్టినటువంటి పెట్టుబడికి రెట్టింపు ఖర్చు ఇచ్చినప్పుడే మద్దతు ధర లభిస్తుందని దానికి కేవలం 119 లక్షల కోట్లు మాత్రమే ఖర్చవుతుందని, దీనిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల రైతు ఆత్మహత్యల పాలై ఆహార కొరత ముప్పు కలుగుతుందని తెలిపారు. వెనుక బడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లు ఆర్థిక సాంఘిక రాజకీయ ఉద్యోగ కాంట్రాక్టు రంగాలలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. కగార్ ఆపరేషన్ పేరుతో చత్తీస్గఢ్ లో విప్లవ కారులను ఎన్కౌంటర్ల పేరుతో హననం చేయడాన్ని ఆపి శాంతి చర్చలు చేయాలని హితువు పలికారు. అనంతరం సిపిఐ సీనియర్ నాయకులు మోతే లింగారెడ్డి మాట్లాడుతూ హాసన్ పర్తి ని శాసన సభ నియోజక వర్గంగా ప్రకటించాలని, హసన్పర్తి లో వంద పడకల ప్రాంతీయ వైద్యశాలను ఏర్పాటు చేయాలని, డిగ్రీ కళాశాలను, పాలిటెక్నిక్ కళాశాలను, నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మెట్టు శ్యాంసుందర్ రెడ్డి హాసన్ పర్తి మండల సిపిఐ కార్యదర్శి, సిపిఐ సీనియర్ నాయకులు నేదునూరి రాజమౌళి, వంగపాడు గ్రామ శాఖ కార్యదర్శి దోమ రాకేష్ సహాయ కార్యదర్శులు దోమ మధున, మంద జ్యోతి, దాసు, మంద రమేష్, సంగీ అనిల్, పసుల శ్రీనివాస్, దోమ సరోజ, మంద స్వరూప, దోమ భారతి, దోమ రజిత, మంద సుధాకర్, దోమ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు. సమావేశమునకు ముందు మహాసభల గోడ పత్రికను విడుదల చేయడం జరిగింది.

## ఏసీబీ కి చిక్కిన ఎంపీడీవో

### ఏసీబీ కి చిక్కిన పెద్ద శంకరంపేట ఇన్చార్జ్ ఎంపీడీవో 5 వేల రూపాయల నగదు లంచం తీసుకుంటూ ఉండగా పట్టుకున్న ఏసిబీ అధికారులు



మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా : మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలానికి చెందిన ఇన్చార్జి ఎంపీడీవో విఠల్ రెడ్డి, డ్రైనేజీ పనుల విషయంలో 15 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఉండగా శుక్రవారం సాయంత్రం మెదక్ జిల్లా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. మెదక్ జిల్లా ఏసీబీ డిఎస్పి సుదర్శన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 2023.24 సంవత్సరంలో మేజర్ గ్రామ పంచాయతీ పెద్ద శంకరంపేట లో చేపట్టిన డ్రైనేజీ పనులకు సంబంధించి మొత్తం 2 లక్షల 92,000 కు సంబంధించిన పనులు ఉండగా ఒక లక్ష 95 వేల రూపాయల పనులు పూర్తి కావడంతో వాటికి సంబంధించిన చెక్ అప్పుడు ఎంపీ ఒ గా విధులు నిర్వహిస్తున్న విఠల్ రెడ్డి ఎంబి చెక్ ఇవ్వడానికి సంబంధిత కాంట్రాక్టర్ కు దాదాపు 20 వేల రూపాయలు డిమాండ్ చేసినట్లు వివరించారు. చివరకు 15 వేల కు ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రస్తుతం అతను పెద్ద శంకరంపేట మండల ఇన్చార్జి ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్నారు. దీంతో సదరు కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులకు ఈనెల 20 వ తేదీన ఫిర్యాదు బాధితుడు చేశారన్నారు. దీంతో శుక్రవారం పెద్ద శంకరంపేట ఎంపీడీవో కార్యాలయంలో 15 వేల రూపాయల నగదు లంచం ఇస్తుండగా ఏసిబి అధికారులు దాడులు నిర్వహించి అవినీతికి పాల్పడ్డ ఇన్చార్జ్ ఎంపీడీవో విఠల్ రెడ్డినీ అదుపులోకి తీసుకున్నారు. 15 వేల రూపాయల నగదును ఏసీబీ అధికారులు స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. అవినీతికి పాల్పడిన ఇన్చార్జ్ ఎంపీడీవో విఠల్ రెడ్డిని నాంపల్లి ఏ సీ బీ కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు ఏసిబి అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఏసీబీ ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట' కరపత్రాలు ఆవిష్కరణ



మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా:చేగుంట మండలంలోని వడియారం ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల లో 'బడిబాట' కరపత్రాలను మండల విద్యాధికారి నీరజ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యం.ఈ.ఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని మన ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ఉచిత పాఠ్యపుస్తకాలు, వర్క్ పుస్తకాలు,యూనిఫామ్స్ తో పాటు అంకితభావం, ఉన్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులచే విద్యా బోధన ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు, ఉపాధ్యాయులు ప్రియదర్శిని, వసంత, సంతోషిమాత,అమరేశ్వరి మరియు మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం లాంటిది సిఎంఆర్ఎఫ్



మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :-బాలచందర్ గౌడ్ మండల కేంద్రానికి చెందిన నల్ల కనుకయ్యకు 42 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అంబటి బాలచందర్ గౌడ్ లబ్ధిదారునికి అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు లబ్ధిదారునికి సీఎం చెక్కును అందజేశామన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలవాలని కేసీఆర్ సూచన మేరకు ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తానని తెలిపారు. ప్రజలకు సేవ చేయడంలోనే సరైన సంతృప్తి ఉంటదని తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పసుల కుమార్,చేన్న రమేష్, అల్లి రాజు, నల్ల రవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కొండపాక 108 వాహనాన్ని పరిశీలించిన




మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :-ప్రోగ్రాం మేనేజర్, జిల్లా కోఆర్డినేటర్ కొండపాక మండలంలో సేవలు అందిస్తున్న 108 అంబులెన్స్ వాహనాన్ని శుక్రవారం రోజు ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ 108 సర్వీసెస్ ఉమ్మడి మెదక్ జిల్లాకు నూతనంగా వచ్చిన ప్రోగ్రాం మేనేజర్ జాన్ పాహిద్, సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ హరి రామ కృష్ణ తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, పలు రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. వివిధ రకాల సంఘటనలో అందించే ప్రాథమిక చికిత్స పై అంబులెన్స్ లో ఉండే పరికరాలు అవి ఏ సమయంలో బాధితులకు ఉపయోగిస్తారని మెడికల్ టెక్నీషియన్ మహేందర్ ను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ప్రథమ చికిత్స అందించే సమయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయొద్దని చెప్పారు. జిల్లాలోని అత్యుత్తమ సేవలు అందిస్తున్న కొండపాక 108 సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కొండపాక అంబులెన్స్ సిబ్బంది ఉన్నారు.

## ధాన్యం కొనుగోలులో జాప్యాన్ని నివారించాలి



మనప్రజాప్రతినిధి//పాపన్నపేట మే 23:-బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి ధాన్యం కొలుగోలులో జరుగుతున్నటువంటి జాప్యాన్ని నివారించి తక్షణం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్నటువంటి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామం లో తడిసిన ధాన్యాన్ని ఆమె పరిశీలన చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అకాల వర్షానికి రైతుల ధాన్యం తడిసి మొలకెత్తిదన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలనీ ఆమె డిమాండ్ చేసారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో సరైన సదుపాయాలు కల్పించక పోవడం వల్లనే ధాన్యం తడిసి మొలకెత్తి రైతులకు నష్టం చేకూరిందన్నారు. ఈ సందర్భంగా ఆమె కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేయాలనీ కోరారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలన్నారు వీరి వెంట వీరి వెంట పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,మెదక్ జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు సోములు,ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్లు బాలా గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, పాపన్నపేట్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి,నాయకులు దుర్గయ్య, రఘు, మనోహర్,మాధవ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రవి కుమార్, నర్సింలు, రైతులు తదితరులు ఉన్నారు.

## హాసన్ పర్తి పోలీస్ స్టేషన్ నీ సందర్శించిన ఏసీపీ



మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :కాజీపేట ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి హాసన్ పర్తి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ ఇన్స్పెక్టర్ చేరాలు పుష్పగుచ్ఛం తో ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సైలు దేవేందర్, రవి, సిద్దయ్య మరియు ఏ ఎస్సై హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్, హోంగార్డ్ సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. స్టేషన్ లోపల బయట పరిసరాలు రికార్డులు, రిసెప్షన్, రైటర్ రూమ్, విజిటర్స్ స్థలాలను పరిశీలించారు.

## సంవిధాన్ లీడర్షిప్ లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జిల్లా :మేడ్చల్ నియోజకవర్గం కీసర లో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన సంవిధాన్ లీడర్ షిప్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్లా శ్రీధర్ బాబు గారితో పాటు పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ .డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# రైతుల ఆదాయాన్ని విస్తృతంగా అభివృద్ధి చేయాలి

మన ప్రజా ప్రతినిధి /ఉమ్మడి వరంగల్ :–జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం నిర్వహించిన ఉద్యానవన శాఖ జిల్లా స్థాయి కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా హార్టికల్చర్ అధికారిణి సంగీత లక్ష్మి , జే డి అగ్రికల్చర్ అధికారిణి అనురాధ, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డి ఆర్ డి ఓ పి డి కౌసల్య దేవి పాల్గొని జిల్లాలో సాగు చేసే పండ్ల తోటలు మరియు కూరగాయల సాగు విస్తీర్ణం పై సంబంధిత అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులతో కలిసి సమీక్షించడం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025- 2026 వార్షిక ప్రణాళిక వివిధ పథకాల ద్వారా రాష్ట్ర స్థాయి నుంచి కేటాయించబడిన వార్షిక ప్రణాళికను ఆమోదించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా ఆయిల్ ఫామ్ సాగు పండ్ల తోటలతో మల్చింగ్, బిందు సేద్యం, స్టేట్ వెదురు మిషన్ వంటి పథకాలకు ఉద్యానవన శాఖ అందిస్తుందని ఇట్టి రాయితీలను ఉత్సాహ వంతులైన రైతులకు అందించి హార్టికల్చర్ సేద్యం పెంచేందుకు కృషి చేయాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయాన్ని ఆధునీకరించి, రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ఉద్యానవన సాగును విస్తృతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుత



హార్టికల్చర్ పంటల విస్తీర్ణాన్ని 32 వేల ఎకరాల నుండి 50 వేల ఎకరాలకు పెంచేందుకు క్షేత్ర స్థాయిలో సమర్థ వంతంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర వేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. ఉద్యానవన సాగు ప్రాధాన్యత అంశాలను వివరిస్తూ హార్టికల్చర్ పంటలు (పండ్లు, కూరగాయలు, పూలు, మందుల మొక్కలు) సాంప్రదాయ పంటల కంటే ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను ఎంపిక చేసుకోవాల్సిందిగా సూచించారు. తక్కువ నీటి వినియోగంతో అధిక ఉత్పత్తిని సాధించ వచ్చునని, మార్కెట్ డిమాండ్ ఉన్న విలువైన పంటల సాగుతో రైతులకు స్థిర ఆదాయం లభిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పంట వైవిధ్యీకరణ పంటలు రైతులు కేవలం ధాన్యం, పత్తి వంటి పంటలకే పరిమితమవకుండా పండ్లు (మామిడి, సీతాఫలం, బొప్పాయ, అరటి, డ్రాగన్ ఫ్రూట్), తదితర పంటలే కాకుండా కూరగాయలు సాగు చేయాలని సూచించారు. మైక్రో ఇరిగేషన్ పద్ధతుల వినియోగం పై వివరిస్తూ నీటి వినియోగాన్ని తగ్గించేందుకు డ్రిప్ మరియు స్పింక్లర్లు, పద్ధతులను ప్రోత్సహించాలని అన్నారు. పరిశ్రమ అనుసంధానం విషయానికి వస్తె ఉత్పత్తి అయిన పంటలకు ధర లభించేలా ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్‌లు, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేలా మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. నాణ్యమైన మొక్కల నర్సరీలను ఏర్పాటు చేసి, రైతులకు సరైన సమయంలో మొక్కల పంపిణీ చేపట్టాలని సూచించారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పండించే వివిధ పంటల వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించడమైనది. ఈ కార్యక్రమంలో నాబార్డ్ ఏజీఎం రవి, కెవికె మామునూర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న , ఉద్యానవన శాఖ అధికారులు సిహెచ్ రాకేష్ జ్యోతి, తరుణ్, అరుణ, తిరుపతి లతో పాటు రైతులు దేవేందర్ కుమార్ వెంకటేశ్వర్లు పాల్గోన్నారు.

# అక్రమంగా తాడి చెట్లు కూల్చివేసినవారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు

ప్రజాప్రతినిధి//చేర్యాల: జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ డిమాండ్దసిద్దిపేట జిల్లా దుల్మిట్ట మండలం బైరాన్ పల్లి గ్రామంలో,బురభిక్షపతీ,, దాసరి శివ, గౌరబోయిన సాయి కిరణ్ తదితరులు సర్వే నెంబర్ 337,337/ఆ గల భూమిలో కల్లు పారే (పండుతాళ్ళు) తాటి చెట్లను ఈ రోజున ఉదయం కల్లు గీత కార్మికులు కల్లు గిసి తీసుకొని వెళ్ళిపోయిన తర్వాత ఎవరు లేని సమయం చూసి చెట్లు కోసే మిషన్ తో తాటి చెట్లను అకారణంగా కూల్చివేసిన పై వ్యక్తుల పై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి కటినంగా శిక్షించాలని అయన డిమాండ్ చేశారు,ఈరోజు బైరాన్ పల్లి గ్రామ కల్లు గీత కార్మికుల తో కలిసి స్థానిక అబ్కారీ ఎస్సై లు సురేష్, సువర్ణ గార్లకు లిఖిత పూర్వకంగా పై వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని కోరుతు పిర్యాదు చేయడం జరిగింది, అనంతరం అరుణ్ మాట్లాడుతూ, బైరాన్ పల్లి



గ్రామంలో సుమారు యాభై కుటుంబాలు కల్లుగీత వృత్తి మీదనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు, కన్నతల్లి లాంటి తాడిచెట్లును అక్రమంగా కూల్చి గీత కార్మికుల జీవనోపాధి నీ దెబ్బతీసిన పై వ్యక్తుల పైన నాన్ బేలబుల్ కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కటినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు, జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల అకృత్యాలకు తాటి, ఈత చెట్లు రాత్రి కి రాత్రే తొలగిస్తున్నారని అన్నారు,దీనితో తాటి, ఈత చెట్ల పెంపకం ప్రశ్నార్థకంగా మారిందన్నారు, తాటి ఈత చెట్లను తొలగించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కటినంగా శిక్షించే విధంగా చట్టం తీసుకురావాలనీ అయన డిమాండ్ చేశారు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కాకుండా ఉండాలంటే పై వ్యక్తులను కఠినంగా శిక్షించాలని అయన ఆబ్కారీ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో.నాయకులు జగ్గం జగన్, జాగ్గంనర్సింలు, పుర్ర కనకయ్య, కొయ్యడ రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# నేడే జాబ్ మేళా
## యువతి యువకులు సద్వినియోగం చేసుకోండి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా వైరా :డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రారంభం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసిన వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ వైరాలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నేడే ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగులకు సింగరేణి కాలరీస్ సహకారంతో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చొరవతో స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఏడో తరగతి నుండి డిగ్రీ ఫార్మసీ ఐటీ డిప్లమో పదవ తరగతి



ఇంటర్మీడియట్ డిగ్రీ పీజీ చేసిన విద్యార్థులకు చక్కటి అవకాశాన్ని వినియోగించుకోవాలని దళిత రత్న అవార్డు గ్రహీత వైరా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు వేల్పుల మురళి నిరుద్యోగులను కోరారు ఈ చక్కటి అవకాశాన్ని ఐదువేల ఉద్యోగాలతో 80 ప్రవేట్ కంపెనీల సహకారంతో వైరాలో చాలా బ్రహ్మాండంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు ఈ అవకాశాన్ని సర్టిఫికెట్లతో మీరందరూ వినియోగించుకోవాలని మీ అర్హతను బట్టి ఉద్యోగం సంపాదించి మీ కుటుంబానికి అండగా ఉండాలని ఏర్పాట్లను స్వయంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పిసిసి కార్యదర్శి నూతి సత్యనారాయణ ఏ ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారని వారు తెలిపారు

# నారాకోడూరులో పర్యటించిన కేంద్ర బృందం

గుంటూరు, నారాకోడూరు మే 23 (మన ప్రజా ప్రతినిధి) : గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం నారాకోడూరు గ్రామంలో శుక్రవారం కేంద్ర బృందం పర్యటించింది. ఈ మేరకు పర్యటనలో భాగంగా నారాకోడూరు




ఒకటవ ప్రధాన సచివాలయం,వేజెండ్ల లోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయాన్ని పరిశీలించింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఆంధ్ర ప్రదేశ్ మూడు రాష్ట్రాలలో పైలెట్ ప్రాజెక్టుగా మూడు గ్రామాల అభివృద్ధి ఎంపికలో భాగంగా నారాకోడూరును కేంద్ర గ్రామీణ కమ్యూనికేషన్ బృందం పరిశీలించినట్లు అధికారుల నుండి సమాచారం. తొలిత నారాకోడూరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య, విద్య, వ్యవసాయ,ప్రాథమిక వ్యవసాయ సంఘం, స్వయం సహాయక సంఘాలు, గ్రామ సచివాలయ జిల్లా, మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి. ప్రస్తుతం కొనసాగుతున్న పనితీరు ఆయా శాఖల విధులకు అవసరమైన సాంకేతిక పరికరాలు, కేంద్ర రాష్ట్రాల నిధుల లభ్యత తదితర వివరాలను సమావేశంలో సెంట్రల్ టీం అడిగి తెలుసుకుంది. ఈ కార్యక్రమంలో తెనాలి డిప్యూటీ



డి.ఎం.హెచ్.ఓ అన్నపూర్ణ, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శాంతకుమారి, అగ్రికల్చర్ ఏడి రామకోటేశ్వరి, డి ఎల్ సి ఓ రామారావు, తాసిల్దార్ శ్రీనివాస్ శర్మ, ఎంపీడీవో ఉమాదేవి మండల తెదేపా అధ్యక్షుడు మైల వెంకటరావంరాజు పాల్గొన్నారు.